6

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



మార్కెట్లో మండే మంటలు

సంపుటి - 2 సంచిక -37 మంగళవారం 8 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల

# ఉపసంహరణ

**ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం**

**కంచెగచ్చిబౌలి భూములపై**

**హైకోర్టులో పిటిషన్**

**పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**

**టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ**




హైదరాబాద్,ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.

## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.



## సామాన్యులకు షాక్....

**భారీగా గ్యాస్ ధరల పెంపు!**

**వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచిన కేంద్రం**

**ఈ మేరకు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటన**

**ఉజ్వల పథక లబ్ధిదారులు, జనరల్ కేటగిరీ ఇద్దరికీ ఈ ధరలు వర్తింపు**



**న్యూఢిల్లీఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త):**,పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. మిగతాది 2లో...

## ఆర్టీసీలో మరోమారు

# సమ్మె సైరన్

**మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె**

**- టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు**




## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై

# నోరు మెదపరేం

**పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు**

**తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి**

**దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి**

**బిజెపి, బిఆర్ఎస్ రెడూ ఒక్కగూటి పక్షులే**

**కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు**



హైదరాబాద్ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. మిగతాది 2లో...

## యువతకు ఉద్యోగాలుఇవ్వండి




**: రాహుల్ గాంధీ**

**ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ**

**బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత**

**తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్**

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

**: టీజీ మంత్రి శ్రీధర్ బాబు**




# వైభవంగా పట్టాభిషేకం

హైదరాబాద్, ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహెూత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహెూత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి



బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## 'పానికన్' గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**



# హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

**(మొదటి పేజీ తరువాయి)**

మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ–ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# ‘పానికన్’ గా ఉండొద్దు

## : ట్రంప్ ఆసక్తికర ట్వీట్

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**
**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**
**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త):పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ లు పెంచడం ద్వారా సంచలనం సృష్టించారు. అయితే, ప్రపంచ దేశాల మాట అటుంచితే, సొంత దేశంలోనే ట్రంప్ విధానాలపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా అమెరికా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు. “ఎప్పుడో దశాబ్ద కాలం కిందట చేయాల్సిన పని ఇది... ఆ పనిచేసేందుకు ఇప్పుడు మన ముందు అవకాశం నిలిచింది. ఇలాంటి సమయంలో బలహీనులుగా మారొద్దు. మూర?ంగా తయారు కాకండి... పానికన్ (బలహీనులు, మూరు?లు ఉండే కొత్త పార్టీ)గా ఉండకండి. బలంగా, ధైర్యంగా, ఓపికగా ఉండండి... ఫలితం ఎంత గొప్పగా ఉండబోతోందో చూడండి” అంటూ ట్రంప్ ట్వీట్ చేశారు. కాగా, ట్రంప్ చైనాపై అదనంగా మరో 50 శాతం టారిఫ్ విధించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే చైనాపై 34 శాతం టారిఫ్ విధించారు.

# సామాన్యులకు షాక్...

## భారీగా గ్యాస్ ధరల పెంపు!

**(మొదటి పేజీ తరువాయి)**

: పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# యువతకు ఉద్యోగాలుఇవ్వండి

ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త):



బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా

# తెలంగాణను తీర్చిదిద్దుతాం

## : టీజీ మంత్రి శ్రీధర్ బాబు

ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త):విష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

## మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె - టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన




హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

**(మొదటి పేజీ తరువాయి)**

పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు.
గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిండని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి..
చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తీర్పు

**%2013నాటి కేసులో దోషులను తేల్చనున్న హైకోర్టు**

ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలు ళ్లు చోటు చేసుకున్న విషయం విదితమే. 2013లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందారు, 130 మందికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఎన్ఐఏ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు యాసిన్ భత్కల్ సహ ఐదుగురికి ఉరిశిక్ష విధించింది.
అయితే కింది కోర్టు తీర్పుపై నిందితులు



హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. 21న ఫిబ్రవరి 2013లో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లు సంభవించాయి. ఎన్ఐఏ రంగంలోకి దిగి విచారణ జరిపింది. విచారణలో 157 మంది సాక్ష్యాలను రికార్డు చేసింది. ఈ ఘటనలో ఇండి యన్ ముజాహిద్ ఉగ్రసంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడిగా తేలింది. నిందుల్లో అసదుల్లా అక్తర్, వకాస్, తెహసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్‌ని నిందితులుగా గుర్తించారు. మూడేళ్లు ఈ కేసులు విచారించిన ఎన్ఐఏ స్పెషల్ కోర్టు విచారణ తర్వాత నిందితులకు మరణశిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన యాసిన్ భత్కల్‌ను 2013లో నేపాల్ సరిహద్దుల్లో పట్టుకున్నారు. ఢిల్లీ, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు సహా పలు కేసుల్లో దోషిగా తేలగా తిహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

# సమాచారం అడిగితే బెదిరింపులు

## - నిబంధనలపై ప్రశ్నిస్తే దాడులా

### - పోలీసులను ఆశ్రయించిన బాధితుడు- అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్


01-04-2025

శ్రీయుత గౌరవనీయులైన పంచాయతీ కార్యదర్శిగారికి రాయునది ఏమనగా తైబజార్ వేలం ప్రకటన 2025 - 2026 నియమ నిబంధనల ప్రకారం రూల్ నెం: 7 ప్రకారం 31-3-2025 ముందు తైబజార్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే తైబజార్ కాంట్రాక్టుదారునికి అప్పజెప్పబడును. ఒక వేళ రిజిస్ట్రేషన్ చేయని యెడల కాంట్రాక్టు రద్దు చేసి గ్రామ పంచాయతీ నిర్వహించబడును. బహిరంగంగా తెలియచేసారు. మీరు ఇప్పుడు ఏ చర్యలు తీసుకుంటారు తెలియజేగలరు.

ఇట్లు
P. సద్దాం ఖాన్
అన్నారం షరీఫ్
9490584152


3/10/25, 11:55 AM Prajavani Government of Telangana

Prajavani Prajavani Acknowledgement Receipt

Thanks for the Registration!

| | |
|---|---|
| Name | :Pathan Sadam Khan |
| Mobile No. | : 9490584152 |
| Address | :annaramsharif,parvathagiri,parvathagiri |
| Village | :PARVATHAGIRI |
| Mandal | :PARVATHAGIRI |
| Grievance Subject | :State Govt : Miscellaneous |

Your Grievance is Registered vide Registration no. WGRDC/E/2025/00571 On 10-03-2025. Please keep the registration number for all future correspondence. Your Grievance is received by District Collectorate Warangal
Grievance Forwarded To DMWO Warangal

**పర్వతగిరి/ఏప్రిల్ 7(జర్నలిస్ట్ వార్త):** గ్రామ పౌరునిగా సమాచారం అడిగితే బెదిరింపులకు దిగుతున్నారు, నిబంధనల గురించి ప్రశ్నిస్తే చంపుతామంటూ వార్నింగులు ఇస్తున్నారని సోమవారం ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామం తైబజార్ వేలం పాటను ఇటీవల అధికారులు నిర్వహించారు. వేలంపాటలో తైబజార్ దక్కించుకున్న వ్యక్తి దానికి సమానమైన ఆస్తిని గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాల్సి ఉంటుంది. ఇదే విషయాన్ని గ్రామానికి చెందిన సద్దాం ఖాన్ అనే వ్యక్తి ప్రశ్నించాడు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగాడు. గత మూడేళ్లుగా తైబజార్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయించలేదని తెలిసింది. దీంతో రిజిస్ట్రేషన్ చేయించకపోతే గ్రామపంచాయతీకి నష్టం వస్తుందని బావించిన అతను ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంట్రాక్టర్ సమాచారం అడిగిన వ్యక్తి ఇంటికి వెళ్లి తనతోపాటు తన తల్లిదండ్రులను చంపుతానని బెదిరించినట్లు బాధితుడు తెలిపాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

#### డిపిఓ అలా ఎలా ప్రశ్నిస్తారు?

గ్రామ పంచాయతీకి నష్టం కలిగించేలా గత కొంతకాలంగా వ్యవహరిస్తున్నారు. సెక్రటరీ సమాచారం అడిగితే ఇవ్వడం లేదు. ఉన్నతాధికారులైన చొరవ తీసుకోవాలని కోరుతూ అన్నారం గ్రామానికి చెందిన యువకుడు ఫిర్యాదు చేశారు. తైబజార్ కాంట్రాక్టు పై భరోసా కల్పిస్తూ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించి అందజేయాల్సి ఉండగా, ఎవరు ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విషయమై వరంగల్ జిల్లా డిపిఓ అధికారి ఫిర్యాదు చేసిన యువకుల్ని ఇందులో మీకు అంత ఇంట్రెస్ట్ ఏమిటని ప్రశ్నించినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు. ఎందుకంత ఇంట్రెస్ట్ అంటే అధికారి ప్రశ్నకు ఆయన సరైన సమాధానం ఇచ్చారు. ఇంట్రెస్ట్ అంటే ఆ గ్రామానికి చెందిన తాను ఒక సిటిజన్ కాబట్టి, బాధ్యతగా తీసుకుంటున్నానని వివరించారు. ప్రస్తుత సమాజంలో కనీసం జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేయడం, ప్రశ్నించేందుకు ఏమాత్రం ఒక్కరు ఆసక్తి చూపించే ప్రసక్తి ఉండదు. అలాంటప్పుడు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఓ పౌరుడు ప్రశ్నిస్తే, ఒకపక్క కాంట్రాక్టర్ తరపు వాళ్ళు బెదిరింపులకు గురి చేస్తూ, దాడులకు పాల్పడుతున్నారు. మరోవైపు చర్యలు తీసుకోమని అధికారులకు ఫిర్యాదు చేస్తే డిపిఓ ఫిర్యాదుదారున్ని ప్రశ్నించే తీరును బట్టి పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

#### పంచాయతీ కార్యదర్శి మొయినుద్దీన్

తైబజార్ రిజిస్ట్రేషన్ గురించి సమాచారం అడిగితే ఇచ్చామని పంచాయతీ కార్యదర్శి మొయినుద్దీన్ తెలిపారు. వేలం పాటలో పాడిన దాని ప్రకారం నాలుగో వంతు నగదు గ్రామపంచాయతీకి చెల్లించారని, మిగతా రూ. 27 లక్షలకు సంబంధించిన మార్ట్ గేజ్ రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరు వరకు సమయం ఉండడంతో అప్పటిలోగా రిజిస్ట్రేషన్ చేయించాలని కాంట్రాక్టర్ కు నోటీసును జారీ చేశామని తెలిపారు.

#### పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్

బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితుని పిర్యాదు మేరకు పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ కారకులపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు సద్దాం ఖాన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీకి ఆర్థికంగా నష్టం చేకూర్చడానికి తైబజార్ కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని, గతేడాది సైతం ఇదే కాంట్రాక్టర్ వేలం పాటలో తైబజార్ సొంతం చేసుకున్నారని అన్నారు. గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో ఇష్టారాజ్యంగా టికెట్లు పెట్టి వసూలు చేసే ప్రమాదం ఉందని, దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కోరారు. సమాచారం అడిగినందుకు, నిబంధనలపై ప్రశ్నించినందుకు ఇంటికి వచ్చి బెదిరించి చంపుతానని భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి



హనుమకొండ/ఏప్రిల్ 7(జర్నలిస్ట్ వార్త): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేసినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులు, పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.

### 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను

## విజయవంతం చేయాలి

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి/ఏప్రిల్ 7( జర్నలిస్ట్ వార్త):
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలతో వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ఎవ్వరూ పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. నాడు కెసిఆర్ చేసిన పనులే ఆ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరికీ అండగా గులాబీ పార్టీ ఉందన్నారు. తండాలను గ్రామపంచాయతీలు చేసిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే, ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదన్నారు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటేసారని వారికి అర్థమైందన్నారు. రైతులకు జరుగుతున్న నష్టానికి అండగా నిలిచి, ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా పార్టీ శ్రేణులుగా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్, మండల ఇన్చార్జులు చింతల యాదగిరి, రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి లూనార్ పంతులు, నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, చిన్నపాక శ్రీనివాస్, మాడుగుల రాజు, ఏర్పుల శ్రీనివాస్, అమడగాని రాజు, మోహన్ రావు, గంధం బాలరాజు, జనార్దన్ రెడ్డి, మాధవరావు, బండి సంతోష్ మహేష్, దేవేందర్, సురా అశోక్ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, బీసీ సెల్ అధ్యక్షులు జడల కృష్ణ, ఎస్సీసెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య, ఎస్టీసెల్ అధ్యక్షులు రవి నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడి మృతి

పర్వతగిరి/ఏప్రిల్ 7(జర్నలిస్ట్ వార్త): ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొంకపాక గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఎల్బీనగర్ కు చెందిన రహమాన్(28) ఆదివారం తన ముగ్గురు స్నేహితులతో కలిసి ఆటోలో వచ్చి మద్యం సేవించారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు రెహమాన్ కాలువలో పడి కొట్టుకుపోయారు. సోమవారం ఉదయం మృత దేహం పైకి తేలింది. మృతుని అన్న ఇమ్రాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు




పర్వతగిరి/ఏప్రిల్ 7(జర్నలిస్ట్ వార్త): ప్రమాదాన్ని తప్పించబోయి ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సును వ్యవసాయ పొలాల్లోకి మళ్లించిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అన్నారం నుంచి వరంగల్ ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు రావూరు- కల్లెడ రెండు గ్రామాల శివారు మధ్యలోకి చేరుకోగా వేగంగా మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ లారీని తప్పించబోయి డ్రైవర్ షరీఫ్ బస్సును పొలాల్లోకి మళ్లించారు. అక్కడ ఉన్న పెద్ద బండ రాయిని తాకి బస్సు ఆగిపోయింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని బస్సులోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిబంధనలతో పనిలేదా?

### - సంపాదన మాత్రమే చూస్తారా?



వరంగల్/ఏప్రిల్ 7(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ జిల్లాలో హోటల్స్ మరి అధ్వానంగా తయారయ్యాయని చెప్పాలి. అందుకు నిదర్శనంగా టిఫిన్ సెంటర్లతో పాటు భోజన వసతి హోటల్లో ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వ్యవహరిస్తున్నారు. కస్టమర్లకు అందిస్తున్న ఆహార పదార్థాలను నాణ్యతగా తయారుచేసి అందించాలని ఆలోచన లేకుండా కేవలం సంపాదన మాత్రమే చూస్తున్నారు. పరిశుభ్రతకు తావే లేకుండా ఇష్టానుసారంగా తయారు చేస్తున్నారు. పని హడావిడిలో పడి ప్రజలకు సమయం ఆదా చేసుకునే క్రమంలో ఎక్కడపడితే అక్కడ అందుబాటులో ఉన్న టిఫిన్ సెంటర్లను ఆశ్రయిస్తారు. పూరి, ఇడ్లీ, వడ, బోండా, దోష ఇలాంటి తినుబండారాలను తయారు చేస్తారు. ఎక్కడ ఏ టిఫిన్ సెంటర్ వద్ద చూసిన కనీసం పాటించాల్సిన నిబంధనలతో పని లేకుండా చేస్తున్నారు. ఒక్క టిఫిన్ తీసుకుంటే 30 నుంచి 50 రూపాయల వరకు డబ్బులు తీసుకుంటున్నప్పుడు నాణ్యత ప్రమాణాలు ఏవని ప్రశ్నిస్తే చాలు, వారికి టిఫిన్ లేదని నిర్మొహమాటంగా మాట్లాడి, వెళ్లగొట్టడం జరుగుతోంది. దీంతో మిగతావారు ఎందుకు టైం వేస్ట్ చేసుకోవాలి, తిన్నామా? వెళ్ళామా? అన్నట్లు ఉంటే సరిపోతుందని సర్దుకుంటున్నారు. ఇకపోతే హోటల్లో పరిస్థితి మరి దారుణమనే చెప్పాలి. ఒక భోజనానికి 100 నుంచి 120 రూపాయలు తీసుకుంటారు. ఇలా ఒక్క రోజుకు వందలాదిమంది కస్టమర్లు హోటల్లను ఆశ్రయించి గిరాకీ చేస్తారు. ఇలా హోటల్లవారు ఒక్క రోజుకు వేల రూపాయలు లాభాలను పొందుతారు. అలాంటప్పుడు హోటల్లో ఉండాల్సిన సౌకర్యాలు ఏమీ ఉండవు. మలవిసర్జన మరుగుదొడ్డి సదుపాయం కనిపించనే కనిపించవు. ప్రతి హోటల్లో నార్మల్ వాటర్ కాకుండా వాటర్ బాటిల్ అందించి అదనపు డబ్బులు వసూలు చేస్తారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నిబంధనలతో పని లేకుండా, ఎవరి ఇష్టానికి వారు వ్యవహరిస్తూ,



ఒక్క రోజుకు వేల రూపాయలను లాభాలుగా పొంది సొమ్ము చేసుకుంటున్న వారికి సంబంధిత అధికారుల ఆశీర్వాదం 100 శాతం ఉందని బాధిత వర్గాలు ఆరోపిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా హోటళ్లపై సంబంధిత అధికారులు ఖచ్చితమైన తనిఖీలు చేపట్టడం లేదని అధికార వర్గాలను అనుమానిస్తున్నారు. ఇప్పటికైనా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వ్యాపారాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# రాబోయే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలి

## -ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే మల్లేశం




**నర్సంపేట/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):** రాబోయే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే మల్లేశం అన్నారు. సోమవారం నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించిన అటానమస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే మల్లేశంవిశిష్ట అతిధిగా గ్రూప్ 2 మహిళ టాపర్ కుమారి బిళ్ళ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని, కార్యాచరణలను ప్రారంభించాలని, ఇలాంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. సివిల్ సర్వీస్, గ్రూప్స్ లాంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చిన అనుభవాన్ని పంచుకుంటూ రాబోయే రోజులలో టీజీపి ఎస్సీ జాబ్ క్యాలెండరు ప్రకారం గ్రూప్స్, పోలీస్ ఉద్యోగ ప్రకటనలు వస్తాయని చెప్తూ ఆయా పోటీ పరీక్షలలో విద్యార్థులు అనుసరించవలసిన ప్రణాళికలను వివరించారు. విశిష్ట అతిధి కుమారి బిళ్ళ శ్రావణి మాట్లాడుతూ తను ఇటీవలే గ్రూప్ 2,3, 4 లలో సాధించిన విజయాలను విద్యార్థులతో పంచుకుంటూ, సిలబస్ ప్రకారం ప్రామాణిక పుస్తకాలను ఎంపిక చేసుకొని క్రమం తప్పకుండ టైంటేబుల్ ప్రకారం, ముఖ్యమైన అంశాలకు సొంత నోట్స్ తయారు చేసుకుంటే రివిజన్ సులభమవుతుందని తద్వారా గ్రూప్ పరీక్షలలో విజయం సాధించవచ్చని చెప్పారు.తాను మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి అనుసరించిన పద్ధతులు, ఎంపిక చేసుకున్న పుస్తకాలు, సబ్జెక్టుల వారీగా వివరించారు.. సమన్వయకర్త డాక్టర్ ఎం సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్స్,పోలీస్, ఉన్నత చదువులకు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో మన కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నేటి కార్యశాల పునాదీ అని తెలియచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ వైస్ ప్రిన్సిపాల్ డా. బి. సత్యనారాయణ, డా.కందాల సత్యనారాయణ, ఎంఎంకె రైముద్దీన్, ఎస్ కమలాకర్, డా.బి.గాయత్రి, డా.రాంబాబు, డా. భద్రు భూక్యా, రుద్రాణి, రజిత, డా.సంధ్య, డా.పూర్ణచందర్, వీరన్న, గణేష్, రమేష్, ఏ . వో . అనిత, మాధవి, నిజాం, భార్గవి, ఆనందరావు, శ్రీనివాస్, దేవేందర్, లక్ష్మి, దివ్య, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




నర్సంపేట/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త): పేదింటి కల నెరవేర్చడానికే ఇందిరమ్మ పథకం అమలు చేయడం జరుగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట మండలం పర్శునాయక్ తండా గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్,ఆర్డీవో ఉమారాణి,తహసీల్దార్ రాజేష్,హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - వైద్యాధికారి డాక్టర్ సరోజ




**చెన్నారావుపేట/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండటం వలన వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించ వచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ( వరల్డ్ పాపులషన్ డే ) పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించటానికి మన శరీరం పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు పౌష్టిక ఆహార తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా ఉదయం నడవటం, శారీరక కసరత్తులు చేయటం ద్వారా శరీరం దృఢంగా తయారయ్యి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేరు, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, కీర్యా, సువార్త, వైద్య సిబ్బంది సురేందర్, సరియ పాల్గొన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు గ్రాంటు వడ్డీ లేని రుణాల పంపిణీ

## -మహిళలు సాధికారితవైపు నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది ఎమ్మెల్యే దొంతి





**చెన్నారావుపేట/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):** మహిళా సంఘాలకు గ్రాంటు వడ్డీ లేని రుణాల పంపిణీచేస్తూ,మహిళలు సాధికారితవైపు నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందువరుసలో ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట ఆశాజ్యోతి మండల సమైక్య మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల కింద ఒక కోటి 77 లక్షలు, ఆర్టీసీ బస్సు కొనుగోలు కోసం పూర్తి సబ్సిడీ గ్రాంటు కింద 30 లక్షల రూపాయలను, చెన్నారావుపేట, నెక్కొండ మండలంల అక్షయ మహిళా రైతు సమైక్యకు గోడౌన్ల నిర్వహణ కోసం 20 లక్షల 15వేల నిధులకు సంబంధించిన చెక్కులను అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించడంలో , వారి జీవనోపాదును మెరుగుపరచడంలో, ఆదాయ అభివృద్ధి కోసం తక్షణ ఋణ సహాయం అందుకునే విధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా వడ్డీ లేని రుణాలు ఎప్పటికప్పుడు మహిళలకు అందిస్తూ వారిని సాధికారతవైపు నడిపించడంలో మా ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.ఇక్కడి మహిళలు సంక్షేమ పథకాలను వినియోగించుకొని దేశ ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రాజెక్టుపరమైన అంశాలలో నర్సంపేట నియోజకవర్గ మండలాలు చురుకైన పాత్ర పోషిస్తాయని, బ్యాంకు రుణాలు 100కు 100% ప్రతి సంవత్సరం సాధిస్తుందని, వడ్డీ లేని రుణాలు 11 కోట్ల 50 లక్షలు అధిక మొత్తంలో నర్సంపేట నియోజకవర్గానికి రావడం జరిగిందని, ప్రతి మండలానికి ఆర్టీసీ బస్సు కొనుగోలు నిధి రావడం జరిగిందని, మండలాల సిబ్బంది పోటీ తత్వంతో పని చేస్తున్నారని, మహిళలు ఆర్థిక అభివృద్ధిలో ఆదర్శవంతంగా ఎదుగుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మునిగాల దయాకర్, అనిత, సరిత, మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, మండల నాయకులు గోపాల్ నాయక్, వెంకట్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో , అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి , డీపీఎం లు అనిత, సరిత ,దయాకర్,ఏపిఎం ఈశ్వర్, సీసీలు వివోఏలు కమ్యూనిటీ.అధ్యక్షురాలు హైమా, లక్ష్మీ, సృజన, తిరుమల, అనిత, ఎమ్మెస్ఏ రజిత, సీసీలు శ్రీలత, మాణిక్యం, కుమారస్వామి అనిత, అస్మా ,పర్వీన్, వివిధ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచి అలవాట్లు, పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవు- 2కె రన్ లో.ఎంఎల్ఏ..




సత్తుపల్లి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త): ఆరోగ్య సమస్యలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మంచి ఆహారపు అలవాట్లు తో పాటు పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం సత్తుపల్లి పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినచర్యలో భాగంగా ఆరోగ్యకరమైన మార్పులతో జీవన నాణ్యత గణనీయంగా పెరుగుతుందన్నారు. నీరు త్రాగడం, సమతుల్య భోజనం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ, తగినంత నిద్ర, ఒత్తిడి తగ్గించుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలుతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు వైద్యులతో కలిసి 2కె రన్ లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

# ప్రైవేటు ఆసుపత్రి వద్దు - ప్రభుత్వ ఆసుపత్రి ముద్దు

## వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్




తల్లాడ/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త): ప్రైవేటు ఆసుపత్రి వద్దు ప్రభుత్వ ఆసుపత్రి ముద్దు అని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ , ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసుకొని అనారోగ్యానికి పూరి కావద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యకరమైన వైద్యం అందించడం జరుగుతుందని సూచించారు. ఈ సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన ఆశాజనకమైన భవిష్యత్ ను ఈ సంవత్సరం నిర్ణయించుకోవాలని తెలిపారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం నవజాత శిశువుల ఆరోగ్యం, మనుగడను మెరుగపరచడంపై దృష్టి సారించాలనితెలిపారు. దీనివల్ల శిశు మరణాల సంపాల్గొన్నారుఖ్యను తగ్గించవచ్చున్నారు. దీనికి గాను గర్భిణీ స్త్రీలు అందరినీ ముందస్తుగా నమోదు చేసుకొని గర్భస్థ సమయంలో నుండి సరియైన వైద్య పరీక్షలు చేసి వారికి ఆసుపత్రిలలో కాన్పులు అయ్యే విధంగా ప్రోత్సహించినట్లయితే ఈ యొక్క శిశు మారణాల సంఖ్యను నిర్ణయంగా తగ్గించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ సిహెచ్ఓ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య భద్రమ్మ స్టాఫ్ నర్స్ కళావతి ఏఎన్ఎం సునీత కృష్ణ ప్రభాకర్ రెడ్డి సురేష్ పాల్గొన్నారు

# విశ్వశాంతి లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.







సత్తుపల్లి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త): ఇప్పటినుంచి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని , పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు అన్నారు. విశ్వశాంతిలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు నిర్వహించారు. ప్రీ ప్రైమరీ తరగతులు ముగించుకొని ప్రైమరీ విభాగంలోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంస పత్రము, మెడల్స్, బొకేతో అభినందించారు. తన ముగ్గురు సంతానం వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు.మనల్ని బట్టి మన పిల్లల ప్రవర్తన ఉంటుందన్నారు.పిల్లలను సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు.ఇందుకు తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. పిల్లల ముందు ఉపాధ్యాయులను కించపరిచే విధంగా, చులకన భాగంగా మాట్లాడితే ఆ పిల్లలకు గురువుల పట్ల గౌరవభావం తగ్గుతుందన్నారు. ఇదే జరిగితే చివరకు నష్టపోయేది తల్లిదండ్రులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,,ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి 50,000 వేల విరాళం అందజేత



రాయపర్తి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):మండలంలోని కొత్తూరు గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 50వేల రూపాయలను కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, కోలా సంపత్, ఎల్లస్వామి,మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి,చిప్ప శ్రీనివాస్, పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, బీముని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# రెజర్ల గ్రామం భూత్ లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





సత్తుపల్లి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):6 వ తేదీన రేజర్ల గ్రామంలో సత్తుపల్లి రూరల్ మండలం మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం భారీ ఎత్తున బిజెపి కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొనీ విజవంతం చేశారు.ప్రధాన కార్యదర్శి శివకృష్ణ మాట్లాడుతూ పార్టీ చేసిన కార్యక్రమాలు పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ ఈ స్థాయిలో దేశంలోని అతిపెద్ద పార్టీగా ఎదిగిన ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ఎంతో అభివృద్ధిని సాధిస్తూ ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు.భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,దేశి రెడ్డి సంజీవరెడ్డి,గొర్ల మోహన్ రెడ్డి,సాలి కృష్ణ స్వామికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు సుదర్శన్ మిశ్రా,నాయుడు రాఘవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి, రూరల్ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి సాలీ శివకృష్ణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని డబల్ బెడ్ రూమ్

# కేశవాపురం ప్రజలు జీవిస్తున్నారు,





తల్లాడ/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త): డబల్ బెడ్ రూమ్ కేశవాపురం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నారు ప్రజలు సోమవారం తల్లాడ మండలం కేశవపురం గ్రామంలో డబల్ బెడ్ రూము ఏడో నెంబర్ పైళ్ల మాధవి, మురళి. మెట్ల కూలింది ఆ సంఘటన తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా ఆ గ్రామం వెళ్లి ఆ సంఘటన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేశపురం గ్రామంలో సుమారు రెండు ఎకరాల భూమిలో 20 డబల్ బెడ్ రూమ్ రూములు నిర్మించారు ఏడు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎస్సీ వారికి 11 బీసీ వారికి కేటాయించారు. ఇంకా రెండు ఖాళీగానే ఉన్నాయి ఆ ఇళ్ల కోసం ఆ గ్రామ ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారు ఆ స్థలం నల్ల రేగడి నేల ప్రభుత్వం కాంట్రాక్ట్ కి ఇవ్వడం వల్ల అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్ల నాణ్యత లేనటువంటి సిమెంట్ ఐరన్ ఇసుక తో నిర్మించి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు ఆ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నోసార్లు డబల్ బెడ్రూం ఇల్లు నాణ్యత లేవని మొరపెట్టుకున్నారు అయినా టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు ఇప్పటికీ ఆ కాలనీకి రోడ్ల లేవు వానొస్తే ఆ కాలనీ అంతా నీళ్లతో నిండిపోతుంది వెంటనే అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ మెట్లు కూలిపోయిన ఇంటిని పరిశీలించి ఆ డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీగా మేము డిమాండ్ చేస్తున్న ఈ కార్యక్రమంలో పైల మురళి నాగమ్మ వెంకటి పార్వతి పుల్లయ్య శ్రీను శ్రీలక్ష్మి సాకేత్ అనిల్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# తీరిన రేషన్ కష్టాలు...

### ఎమ్మెల్యే శంకరన్నకు ధన్యవాదములు..

**(షాద్ నగర్):**ఏప్రిల్ 0 7(జర్నలిస్ట్ వార్త): ఫరూక్ నగర్ ఎలికట్ట మండలం ఎలికట్ట గ్రామపంచాయతీ పరిధిలోని మహల్ ఎలికట్ట గ్రామంలో దాదాపుగా 150 రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరూ ప్రతినెల ఎలికట్టకు వచ్చి రేషన్ తీసుకెళ్లడం ఇబ్బందిగా మారిన తరుణంలో గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు మా రేషన్ మా గ్రామంలోనే ఇవ్వాలని విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. వారం క్రితం వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన షాద్ నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు శంకరన్నకి గ్రామంలోని మహిళలు, యువకులు,గ్రామ పెద్దలు రేషన్ ఇక్కడే ఇచ్చే ఏర్పాటు చేయవలసిందిగా కోరిన వెంటనే నూతనంగా రేషన్ షాప్ ఏర్పాటు చేసి గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యేకు మహల్ ఎలికట్ట గ్రామ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ తరపున

# విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని కష్ట పడి చదవాలి

### -ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

**రాయపర్తి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదవాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఊకల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు టీ షర్ట్,షూ, టై,బెల్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుతారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య లభిస్తుందని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు.విద్య,వైద్యానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని అన్నారు. ప్రభుత్వాలు పాఠశాలలను



అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ ఎంపీపీ



రాంబాబు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,గారె నర్సయ్య, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, సద శ్రీను, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, చందు రామ్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కల్లపల్లి సుభద్ర దేవి కి నివాళ్లు అర్పించిన శ్రీనివాస్ రెడ్డి





రాయపర్తి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లోని పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మేనత్త తక్కేళ్లపల్లి సుభద్రదేవి దశ దిన కర్మ లో సోమవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి ప్రగాఢ సానుభూతినీ తెలిపారు.ఈ కార్యక్రమ%శీ%లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు లిఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఐత రా%శీ%చందర్, కుందూరు యాదగిరి రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చందు రామ్, ఎల్లస్వామి, చందు సతీష్, చిల్వేర్ సాయి గౌడ్, కోలా సంపత్, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సత్తుపల్లి/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణ,,మండల పరిది భుత్ లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని పునాదిగా ఏర్పడిందని అంత్యోదయ అంటే సమాజంలోని చిట్టచివరి నిరుపేదకు కూడా ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు చేరేటట్లు చూడడమనే. నేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్ఫర్ విధానం ద్వారా చాలా పథకాలకు నేరుగా లబ్ధిదారులకు చిట్టచివరి గ్రామాలకు కూడా అందే విధంగా చూస్తున్నారని. నాడు దీన్ దయాలు ఉపాధ్యాయ ఆదర్శంగా నేటి భారతీయ జనతా పార్టీ నడుస్తుందని, కుటుంబ రాజకీయాలకు తావు లేకుండా సమాజసేవే లక్ష్యంగా దేశ అభివృద్ధిని



కాంక్షిస్తూ ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త పాటుపడతారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగరవేయడం ఖాయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భానోత్ విజయ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు, సీనియర్ నాయకులు షేక్ రహంతుల్లా, రూరల్ మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, శివ యాదవ్, కార్తిక్ యాదవ్, పెరిక కిరణ్ సంమిట రాంబాబు చల్లా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు

# పిఆర్సి వెంటనే మంజూరు చేయాలి.





బయ్యార/ఏప్రిల్7(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్,టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్.లు అన్నారు. సోమవారం బయ్యారం మండలంలో, టీఎస్ టి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హౌసింగ్,బాలాజీ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ ,బయ్యారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్, అధ్యక్షులు భానోత్ వీరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే మంజూరు చేయాలి. పెండింగ్ బకాయిలు, కరువు భత్యం ఉద్యోగస్తులకు కల్పించాలన్నారు. డీఎస్సీ 2008 ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు అందించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అప్గ్రేడ్ చేయాలని సూచించారు. సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలని తెలిపారు. యుపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని ఆములు పరచాలి.రాష్ట్రంలోని మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్, లక్ష్మణరావు పీజీహెచ్, సీనియర్ ఉపాధ్యాయులు శంకర్, రాష్ట్ర కార్యదర్శి రంగన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్చా నాయక్, మండల నాయకులు రామారావు, మండల అధ్యక్షులు వీరు, నాయకులు రాజు, శివా నాయక్, గంగావత్ శ్రీను, చిరంజీవి, సక్రు, శంకర్, రాంజీ, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఛేదనలో ముంబై బోల్తా



## ఆఖరి ఓవర్‌లో అద్భుతం
## విరాట్, రజత్ హాఫ్ సెంచరీలు
## పోరాడి ఓడిన ముంబై రాణించిన తిలక్

ముంబై: ఐపీఎల్ అభిమానులకిది అదిరిపోయే మ్యాచ్. బ్యాటింగ్‌లో చెలరేగిన బెంగళూరు ప్రత్యర్థి ముంబై ముందు 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచినా.. ఆఖరి బంతి వరకూ ఉత్కంఠను రేకెత్తించింది. ఓ దశలో ముంబై ఓటమి లాంఛనమే అనిపించినా తిలక్ వర్మ (29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 42)ల దంచుడు ఆర్‌సీబీలో గుబులు రేపింది. కానీ కీలక దశలో వారి వికెట్లు తీసి తిరిగి పోటీలోకి రావడంతో పాటు, చివరి ఓవర్‌లో స్పిన్నర్ క్రునాల్ (4/45) మూడు వికెట్లు పడగొట్టి ఆర్‌సీబీని గట్టెక్కించాడు. దీంతో సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో రజత్ సేన 12 పరుగుల తేడాతో నెగ్గింది. అలాగే వాంఖడేలో ఈ జట్టు పదేళ్ల తర్వాత గెలవడం మరో విశేషం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 221 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), దేవ్‌దత్ (22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 37), రజత్ పటీదార్ (32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), జితేశ్ (19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 40 నాటౌట్) చెలరేగారు. హార్దిక్, బౌల్ట్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ముంబై 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసి ఓడింది. హాజెల్‌వుడ్, యష్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ ద మ్యాచ్‌గా రజత్ పటీదార్ నిలిచాడు.

**చివర్లో బోల్తా:** భారీ ఛేదనలో ముంబై ఆరంభం నుంచే ఇబ్బందిపడింది. ఆర్‌సీబీ బౌలర్లు కట్టడి చేయడంతో ఓపెనర్లు రోహిత్ (17), రికెల్టన్ (17) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. అటు విల్ జాక్స్ (22)తో కలిసి సూర్యకుమార్ (28) మూడో వికెట్‌కు 41 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే సూర్య భారీ షాట్లు ఆడేందుకు కష్టపడ్డాడు. రెండు క్యాచ్ అవుట్స్ ప్రమాదం నుంచి తప్పించుకున్న తను చివరకు 12వ ఓవర్‌లో యష్‌కు చిక్కాడు. అప్పటికి స్కోరు 99/4గా ఉండడంతో ఇక ముంబైకి భారీ ఓటమి ఖాయమనిపించింది. కానీ ఈ దశలో తిలక్, హార్దిక్ బ్యాట్లు ఝుళిపించి వణుకు పుట్టించారు. 13వ ఓవర్‌లో తిలక్ 6,4,4.. 14వ ఓవర్‌లో హార్దిక్ 6,4,6,4తో మొత్తంగా 39 పరుగులు రావడంతో మ్యాచ్ ముంబై వైపు తిరిగింది. అలాగే తిలక్ 16వ ఓవర్‌లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. కానీ అంతా సవ్యంగా సాగుతున్న దశలో ముంబై వరుస ఓవర్లలో ఈ ఇద్దరి వికెట్లను కోల్పోయింది. సమీకరణం 6 బంతుల్లో 19 రన్స్‌కి చేరింది. అయితే క్రునాల్ ఆరు పరుగులే ఇచ్చి శాంట్నర్



(8), చాహర్ (0), నమన్ (11)ల వికెట్లు తీసి ఆర్‌సీబీని సంబరాల్లో ముంచాడు.

**ఆరంభం నుంచే దంచుడు:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీ జట్టు స్కోరు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఓపెనర్ విరాట్ అనూహ్యంగా ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగగా, దేవ్‌దత్, కెప్టెన్ రజత్, జితేశ్ కూడా అదరగొట్టడంతో బెంగళూరు భారీ స్కోరందుకుంది. చివరి ఐదు ఓవర్లలో జట్టు 70 పరుగులు సాధించింది. బుమ్రా ఒక్కడే కాస్త కట్టడి చేశాడు. అయితే తొలి ఓవర్ రెండో బంతికే ఓపెనర్ సాల్ట్ (4)ను పేసర్ బౌల్ట్ బౌల్డ్ చేసినా.. జట్టు ఆటలో మాత్రం జోరు తగ్గలేదు. ముంబైపై బెంగళూరు తమ అత్యధిక పవర్‌ప్లే స్కోరు (73/1)ను సాధించింది. పడిక్కళ్‌ను స్పిన్నర్ విఘ్నేష్ అవుట్ చేసి రెండో వికెట్‌కు 52 బంతుల్లోనే 91 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పెట్టాడు. అనంతరం 10–13 ఓవర్ల మధ్య పరుగులు నెమ్మదించాయి. అయితే శాంట్నర్ ఓవర్‌లో 20 పరుగులు రావడంతో తిరిగి లయ అందుకుంది. తర్వాతి ఓవర్‌లోనే విరాట్, లివింగ్‌స్టోన్ (0)లను హార్దిక్ అవుట్ చేశాడు. కానీ డెత్ ఓవర్లలో పటీదార్‌కు జితేశ్ జత కలవడంతో ముంబై బౌలర్లు గతి తప్పారు. 16వ ఓవర్‌లో జితేశ్ 4,6 రజత్ 4తో బౌల్ట్ 18 రన్స్ సమర్పించుకున్నాడు. ఇక ఆ తర్వాత పటీదార్ 6,6,4తో 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. హార్దిక్ వేసిన ఈ 17వ ఓవర్‌లో ఏకంగా 23 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్‌లో జితేశ్ రెండు సిక్సర్లతో స్కోరు 200 దాటగా రజత్ వికెట్‌ను కోల్పోయింది. వీరి మధ్య ఐదో వికెట్‌కు 69 పరుగులు జత చేరాయి. చివరి ఓవర్‌లో బుమ్రా 8 పరుగులే ఇచ్చి కాస్త ఊరటనిచ్చాడు.




# టీ20 క్రికెట్లో చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

**ముంబయి ఇండియన్స్ పై కోహ్లీ అర్ధసెంచరీ**
**టీ20 క్రికెట్లో 13 వేల పరుగులు పూర్తి**
**అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన తొలి భారత బ్యాటర్ గా రికార్డు**

ముంబయి వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 13,000 పరుగులు చేసిన భారత బ్యాట్స్ మన్ గా చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 13 వేల పరుగులు చేసిన తొలి భారత క్రికెటర్‌గా కూడా నిలిచాడు. కోహ్లీ 386 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత అందుకున్నాడు. నేటి మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ బాది అభిమానులను అలరించాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

**టీ20 క్రికెట్లో 13,000 పరుగులు చేసిన ఆటగాళ్లు**

1. క్రిస్ గేల్- 14,562 పరుగులు (381 ఇన్నింగ్స్ లు)
2. అలెక్స్ హేల్స్- 13,610 పరుగులు (474)
3. షోయబ్ మాలిక్- 13,557 పరుగులు (487)
4. కీరన్ పొలార్డ్- 13,537 పరుగులు (594)
5. విరాట్ కోహ్లీ- 13,050 పరుగులు (386)

# టాంజానియా చరిత్ర

## తొలిసారి అండర్-19 కు అర్హత




న్యూఢిల్లీ: ఆఫ్రికా క్రికెట్ జట్టు టాంజానియా చరిత్ర సృష్టించింది. తొలిసారి అండర్–19 వరల్డ్‌క్‌పనకు అర్హత సాధించింది. నైజీరియాలో జరిగిన అండర్–19 వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో ఆరు జట్ల రౌండ్ రాబిన్ లీగ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ టాంజానియా విజయాలు సాధించింది. ఈ క్రమంలో 2026లో జరిగే జూనియర్ వరల్డ్‌క్‌పనకు అర్హత సాధించిన 12వ జట్టుగా టాంజానియా నిలిచింది. 16 జట్ల టోర్నీలో ఆతిథ్య జట్టుగా జింబాబ్వేతోపాటు గత టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేసిన 10 జట్లు నేరుగా క్వాలిఫై అయ్యాయి. ఆసియా, ఈస్ట్ ఆసియా పసిఫిక్, ఐరోపా, అమెరికా రీజియన్ల నుంచి ఒక్కో జట్టు అర్హత సాధించాల్సి ఉంది.

# ఇషాంత్‌కు జరిమానా

హైదరాబాద్: గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అంతేకాకుండా ఓ డీమెరిట్ పాయింట్ కూడా అతడి ఖాతాలో చేరింది. ఆదివారం సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాంత్ ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.2 రూల్‌ను అతిక్రమించినట్టు తేలింది. క్రికెట్ సామగ్రి, జెర్సీ, మైదానంలోని వస్తువులను అగౌరవపర్చడం దీనికిందికి వస్తుంది. రెఫరీ శ్రీనాథ్ విధించిన ఈ జరిమానాను ఇషాంత్ అంగీకరించాడు.




# విడాకులు తీసుకోబోతున్న మేరీకోమ్...



మన దేశానికి గర్వకారణమైన దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ తన 20 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలకబోతున్నారు. మేరీకోమ్ దంపతులు విడాకులు తీసుకోబోతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. మేరీకోమ్, ఆమె భర్త ఓన్లర్ కరుంగ్ విడాకులు తీసుకోబోతున్నారట. త్వరలోనే విడాకుల ప్రక్రియ ప్రారంభం కానుందని సమాచారం.

2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత భార్యాభర్తల మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయని చెబుతున్నారు. ఆ ఎన్నికల్లో మేరీకోమ్ భర్త పోటీ చేసి ఓడిపోయారు. దీంతో, వీరికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. భార్యాభర్తల మధ్య విభేదాలకు ఇది కారణమయింది. అప్పటి నుంచి ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారనే వార్తలు ఇంతకుముందే వచ్చాయి. ప్రస్తుతం మేరీకోమ్ తన నలుగురు పిల్లలతో కలిసి ఫరీదాబాద్ లో ఉండగా... ఆమె భర్త మరికొందరు కుటుంబసభ్యులతో కలిసి ఢిల్లీలో ఉంటున్నారు.

మరోవైపు, భర్తకు దూరంగా ఉన్న మేరీకోమ్ తన బిజినెస్ పార్టనర్ హితేశ్ చౌదరీతో రిలేషన్ లో ఉన్నారనే వార్తలు వచ్చాయి. మేరీకోమ్ ఫౌండేషన్ కు ఆయన ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారనే వార్తలు వస్తున్న తరుణంలో... తన సోషల్ మీడియాలో వరుసగా మేరీకోమ్ ఫొటోలను షేర్ చేస్తూ ఆ వార్తలకు హితేశ్ బలం చేకూరుస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... హితేశ్ చౌదరి భార్య కూడా ఓ బాక్సర్ అని తెలుస్తోంది.

# నాన్నంటే ఎంతో భయం



న్యూఢిల్లీ: చిన్నప్పుడు తనకు నాన్న పాన్ సింగ్ అంటే ఎంతో భయమనే విషయాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ బయటపెట్టాడు. ఆయన వల్లే ఎంతో క్రమశిక్షణతో కూడిన జీవితం అలవాటైందని తెలిపాడు. తన కెరీర్‌ను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పాడు. 'నాన్న ఎంతో కఠినంగా ఉండేవారు. కానీ, ఎన్నడూ కోప్పడలేదు. ఎప్పుడూ సమయపాలన పాటించే వారు. అది నాకు కూడా అలవడింద'ని తెలిపాడు. తన తండ్రి వల్లే జీవితంలో ఎప్పుడూ అభద్రతా భావానికి గురికాలేదన్నాడు.

# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.

# బాలీవుడ్ లో తెలుగమ్మాయి

ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో సౌత్ భామలు కూడా సత్తా చాటుతోన్న సంగతి తెలిసిదే. స్థానిక భామల నుంచి పోటీ ని ఎదుర్కుని హిందీ పరిశ్రమలో గొప్ప అవకాశాలు అందుకుంటున్నారు. హిందీ మార్కెట్ స్టార్ భామలకు ఏ మాత్రం తీసిపోకుండా రప్పాడిస్తున్నారు. సమంత, రష్మికా మందన్నా, కీర్తి సురేష్ ఇప్పటికే లాంచ్ అయి కొన్ని సినిమాలు కూడా చేసారు. ఇటీవలే తెలుగు అమ్మాయి శ్రీలీల కూడా ఓ ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. తాజాగా ఇదే వరుసలో మరో హైదరాబాద్ బ్యూటీ బాలీవుడ్ కి వెళ్తోంది. 'మల్లేశం'తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్య నాగళ్ల గురించి పరిచయం అవసరం లేదు. ఇప్పటికే తెలుగులో కొన్ని సినిమాలు చేసింది. నటిగా తనకంటూ ఓ ఐడెంటిటీని సంపాదించుకుంది. ట్యాలెంటెడ్ బ్యూటీగా ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇంకా అమ్మడి ట్యాలెంట్ కి తగ్గ సరైన ఛాన్సులు పడలేదు. పడితే తానేంటో ప్రూవ్ చేసేది. అయితే అంతకంటే ముందే బాలీవుడ్ అమ్మడిని పిలిచింది. ఏక్తా ఫిలింస్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలోనే అవకాశం అందుకుంది. అనన్య ప్రధాన పాత్రలో రాకేష్ జగ్గి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ఇప్పటికే షూటింగ్ మొదలైంది. ఇందులో అనన్య గిరిజన యువతి పాత్ర పోషిస్తుంది. అంటే డీగ్లామర్ గా తెరపై కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి అంటే రవిక ధరించరు. కేవలం సెమీసారీలో కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి ఆహార్యంలో ముస్తాబవ్వాల్సి ఉంటుంది. ఇంతవరకూ అనన్యకి పూర్తి స్థాయిలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు దక్కలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో కనిపించినా ఇలా వచ్చి అలా వెళ్లిపోయే పాత్రలకే పరిమితమైంది. నటిగా సరైన కంటెంట్ ఉన్న చిత్రం పడలేదు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ వచ్చిన అవకాశం గొప్పదే. నటిగా తనని తాను ఆవిష్కరించుకోవడానికి అవకావం ఉంది. కాకపోతే పాత్ర విషయంలో కాస్త తెగించి నటించాల్సి ఉంటుంది.



# విజయ్, రష్మిక ఒమన్‌లో ఎంజాయ్



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు.

# ముంబాయిలో ఓదెల-2 హంగామా

నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్‌లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.



# రామ్ చరణ్ 'పెద్ది' గ్లింప్స్ సెన్సేషన్ రికార్డు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మూవీ ఫస్ట్ షాట్ సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. యూట్యూబ్‌లో 31 మిలియన్లకు పైగా వ్యూస్‌తో ప్రస్తుతం నంబర్ వన్‌గా ఉంది. ఈ క్రమంలో ఈ గ్లింప్స్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. విడుదలైన 24 గంటల్లో అత్యధిక వ్యూస్ (31.15 మిలియన్లు) రాబట్టిన తెలుగు గ్లింప్స్‌గా నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు జూనియర్ ఎన్‌టీఆర్ దేవర (26.17 మిలియన్లు) పేరిట ఉండగా... పెద్ది 18 గంటల్లోనే చెరిపేసింది. అయితే, దేవరకు 7 లక్షలకుపైగా లైక్స్ వస్తే... పెద్దికి మాత్రం 4 లక్షలకు పైగా వచ్చాయి. 'పెద్ది' షాట్ ఔట్ ఆఫ్ ది పార్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో మెగా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ గ్లింప్స్ ఆఖర్లో చెర్రీ షాట్ ఆడిన సీన్ అదిరిపోయిందంటున్నారు.ఇక బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ పుట్టినరోజున పెద్ది విడుదల కానుంది.

